తిరుణాలకు భారీ బందోబస్తు : ఎస్ఐ

ప్రజాశక్తి - కలసపాడు

మండల కేంద్రంలో మంగళవారం నుంచి ప్రారంభమయ్యే పరిపేతురు, పరిపోలు తిరుణాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తిమోతి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తిరుణాలకు 200 మంది పోలీసులు, ఇద్దరు సిఐలు, ఆరుగురు ఎస్ఐలు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. గిద్దలూరు, పోరుమామిళ్ల నుంచి వచ్చే వాహనాలు గీతాంజలి స్కూల్‌కు ఇరువైపులా పార్కింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు తిరుణాలకు వచ్చే యాత్రికులు జాగ్రత్తగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. చర్చి ఎదురుగా పారుతున్న తెలుగు గంగలోనికి చిన్నారులు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.

ఆశలన్నీ టమోటాపైనే..

జిల్లాలో వేల ఎకరాల్లో సాగు

ఆశాజనకంగా ధరలు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు నియోజకవర్గంతో పాటు జిల్లాలోని పలు మండలాల్లో రబీ సీజన్‌లో రైతులు టమోటా పంటను సాగు చేపట్టారు. జిల్లాలో అధికంగా మైదుకూరు మండలపరిధిలో టమోటా పంటను రైతులు సాగు చేపట్టారు. మండల పరిధిలోనే 6 వేల ఎకరాల వరకు టమోటా పంటను రైతులు సాగు చేపట్టారు. దువ్వూరు, చాపాడు, ఖాజీపేట మండలాలలో 2 వందల ఎకరాలలో, ఇతర మండలాలలో 50 ఎకరాలలోపు టమోటాను రైతులు చేపట్టారు. ముందుగా సాగుచేసిన టమోటా దిగుబడి వారం, పది రోజుల్లో ప్రారంభంకానుంది. డిసెంబర్ మొదటి వారం నుంచి టమోటా దిగుబడి అధికంగా రానున్నది. టమోటా ఎకరా సాగుకు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు రూ. 30 వేల వరకు ఖర్చులు అవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో రూ. 50 వరకు అమ్మకాలు చేపడుతున్నారు. ప్రస్తుతం మన ప్రాంతంలో అమ్మకాలు చేపట్టే టమోటా మదనపల్లి, చిత్తూరు ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. మైదుకూరు ప్రాంతంలో ముందస్తుగా సాగుచేసిన పంట 30 కిలోల బాక్స్ ధర రూ. 800 పలుకుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. రాబోయే నెలరోజుల పాటు వర్షాలు నమోదైతే పంట దెబ్బతిని దిగుబడులు తగ్గుతాయని రైతులు వాపోతున్నారు. ఈ ఏడది ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన ఉల్లి పంట అధిక వర్షాలకు దెబ్బతిని దిగుబడులు పూర్తిగా తగ్గాయి. నూర్పిడి సమయంలో ధరలు కూడా గణనీయంగా తగ్గడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. క్వింటా రూ.500 మాత్రమే ఉల్లి గడ్డలు పలికాయి. ఉల్లి సాగుచేసిన రైతులు అన్ని విధాల నష్టపోయారు. దీంతో రైతులు ఆశలని టమోటా పంటపై ఉన్నాయి. 30 కిలోల బాక్స్ ధర రూ. 300 నుంచి రూ. 600 రూపాయల వరకు గత ఏడాది అమ్మకాలు జరిగాయి. కేవలం ఈ ఏడాది ఒక నెలపాటు ఈ ధరలు ఉంటే ఎకరాకు రూ. 50 వేల వరకు ఆదాయం వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ఎకరా టమోటా పంటలో వారానికి 100 బాక్సుల వరకు దిగుబడి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. ధరలు కాస్త ఉంటే ఎరువులు, పురుగుమందులు పిచికారి చేసి పంటను జనవరి చివరి వరకు కాపాడుకోవచ్చని రైతులు సూచిస్తున్నారు. ప్రస్తుతం సాగుచేసిన టమోటా పంట ఆశాజనకంగా ఉందని పురుగు బెడదకూడా కాస్త తక్కువగా ఉందని రైతులు పేర్కొంటున్నారు.

ఎకరాకు రూ.30 వేలు ఖర్చులవుతున్నాయి

టమోటా సాగుకు ఎకరాకు రూ. 30 వేల వరకు ఖర్చులు అవుతున్నాయి. ప్రస్తుతం పంట ఆశాజనకంగా ఉంది. ధరలు ఏ విధంగా ఉంటాయో అని ఆందోళనగా ఉంది. ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు అధికమయ్యాయి. దిగుబడులు చేతికి వచ్చే సమయానికి ధరలు ఉండడం లేదు. టమోటా ధరలు ఆశాజనకంగా ఉంటాయని భావిస్తున్నాం.

- సంజీవరెడ్డి, టమోటా రైతు, ఉత్సలవరం.

పంట ఆశాజనకంగా ఉంది

టమోటా పంట ప్రస్తుతం ఆశాజనకంగా ఉంది. ఈ నెల చివరి నాటికి దిగుబడులు ప్రారంభమవుతాయి. ప్రస్తుతం ధరలు 30 కిలోల బాక్స్ రూ. 750 వరకు పలుకుతున్నాయి. పంట చేతికి వచ్చే సమయానికి ధరలు పెరుగుతాయని భావిస్తున్నాం. అధిక వర్షాలు పడకపోతే టమోటా ద్వారా లబ్ధి పొందే అవకాశం ఉంటుంది.

- సుబ్బారాయుడు, టమోటా రైతు, వెంకటాపురం.

పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి
ప్రజా సంఘాల నాయకుల డిమాండ్

నిరసన తెలియజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

గంజాయి, మత్తుమందులను అడ్డుకుని నెల్లూరులో ప్రజలకు అండగా నిలిచిన కె. పెంచలయ్యను హత్య చేసిన వారిని, అండదండలిచ్చి ప్రోత్సహించిన వారందరిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారికి అన్ని విధాలుగా భోరోసా ఇచ్చి ఆదుకోవాలని కెవిపిఎస్ నాయకులు నరసింహ, ప్రవీణ్, తిమ్మయ్య, సి.పి. రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి కోరారు. సోమవారం అంబేద్కర్ సర్కిల్ వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరులోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో పెంచలయ్య తన కళారూపాలతో, చైతన్యపరుస్తూ గంజాయి, మత్తుమందులతో కుటుంబాలు నాశనం కారాదని పట్టుదలతో పోలీసులు, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి గంజాయి అంతం చేయాలని చురుకుగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో గంజాయి ముఠా కక్షగట్టి ఆయనను వెంటాడి, వేటాడి అత్యంత దారుణంగా, క్రూరంగా, కన్నబిడ్డల ముందే కత్తులతో నరికి చంపడం రాష్ట్రంలో తీవ్ర ఆందోళన, ఆవేదన కలిగించిందని తెలిపారు. హంతకులు కత్తులు, రాడ్లు, మారణాయుధాలతో స్వైరవిహారం చేసి, బైక్‌పై వెళ్తున్న అతడిని తరిమి తరిమి చంపడం వెనుక గంజాయి మాఫియా ఉందనేది స్పష్టమని తెలిపారు. కొంతకాలంగా గంజాయి ముఠాను నడుపుతూ వారితో చోరీలు, నేరాలు, గంజాయి, మత్తుమందుల అమ్మకాలు చేయిస్తున్న ఒక మహిళ కారణమని పోలీసులు ఇప్పటికే ప్రకటించారని చెప్పారు. ఆమెను తక్షణం అరెస్టు చేయాలని, ఎవరు అధికారంలో ఉంటే వారి అండదండలు ఆమెకు సమృద్ధిగా ఉన్నాయని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. గంజాయి మీద ఉక్కుపాదం మోపుతున్నట్లు పదేపదే ప్రకటిస్తూ వచ్చారని, కానీ గంజాయి ముఠా చేసిన ఈ హత్యపై హోం మంత్రి కనీసం స్పందించలేదని తెలిపారు. మాటమాత్రంగానూ ఖండించలేదని, ఇలా అయితే గంజాయిపై పోరాడే వారికి ఎలా భరోసా ఇవ్వగలరని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆ గంజాయి మాఫియాకు బలైన యువకుడి కుటుంబాన్ని సందర్శించి, భరోసా కల్పించాలని కోరారు. పెంచలయ్య భార్య దుర్గకు రూ.50 లక్షల సాయం, ఆరు ఎకరాల భూమి, ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెంచలయ్యది అత్యంత నిరుపేద దళిత కుటుంబమని, భార్యతో పాటు ఇద్దరు చదువుకుంటున్న పిల్లలున్నారని తెలిపారు. భార్య దుర్గకు ఉద్యోగం కల్పించాలని, ఇద్దరు పిల్లల చదువుకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి, మద్యం, మత్తు పదార్థాల అక్రమ అమ్మకాల మాఫియాను అరికట్టేందుకు మరింత స్పష్టమైన, సమగ్రమైన చర్యలు చేపట్టాలని ఈ దారుణ ఘటన హెచ్చరిస్తుందని వివరించారు. ఇలాంటి శక్తులను ప్రోత్సహించేవారు ఏ పార్టీలో ఉన్నా, అధికార యంత్రాంగంలో ఏ స్థానంలో ఉన్నా అలాంటి శక్తులపట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షుడు సుమంత్, డివైఎఫ్ఐ నాయకులు వంశీ, ఎస్ఎఫ్ఐ నగర నాయకులు నవీన్, రాజు, మనోహర్, అఖిలేష్, అభిలాస్, విక్రమ్, పిఎన్ఎం కడప కన్వీనర్ వరలక్ష్మి, హరి, సునీల్, సాయి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఐఎన్ సుబ్బమ్మ, కమేశ్వరమ్మ, దస్తగిరి రెడ్డి, చంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

12వ పిఆర్‌సి ప్రకటించి వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి - బద్వేలు

ఉద్యోగులకు, కార్మికులకు 12వ పిఆర్‌సిని వెంటనే ప్రకటించి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్రబాబు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం మున్సిపల్ కమిషనర్‌కు బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఎ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 12వ పిఆర్ఇ కమిటీని నియమించి మున్సిపల్ కార్మికులందరికీ జీతాలు పెంచాలని, 2025 జూలైలో రాష్ట్రవ్యాప్తంగా ఇంజి నీరింగ్ కార్మికుల పది రోజులు పారిశుధ్య కార్మికులు ఏడు రోజులు సమ్మెకాలపు జీతం చెల్లించేందుకు సంబంధించి జీవో జారీ చేయాలని పేర్కొన్నారు. 2023 డిసెంబర్ 26 నుండి 2024 జనవరి 11 వరకు జరిగిన మున్సిపల్ కార్మికుల 17 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలను నెరవేర్చాలని చెప్పారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్ష-కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్, ఉపాధ్యక్షులు యువరాజు యూనియన్ అధ్యక్షుడు యన్. సత్యరాజు,కార్యనిర్వాహక అధ్యక్షుడు డి.హరి, ఉపాధ్యక్షులు ఎస్.పాలయ్య, కార్యదర్శులు బి.పి.శ్యామ్ ప్రవీణ్,బి. ప్రవీణ్ కుమార్, కోశాధికారి కె.శివకుమార్, కమిటీ సభ్యులు ఐ.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

డిగ్రీ, పీజీ పరీక్షలు వాయిదా

ప్రజాశక్తి కడప అర్బన్ : దిత్వా తుపాన్ కారణంగా వాయిదా పడిన యోగివేమన విశ్వవిద్యాలయ డిగ్రీ, పీజీ పరీక్షల నూతన తేదీలను విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె.ఎస్.వి. కృష్ణారావు సోమవారం ప్రకటించారు. డిసెంబర్ 1న నిర్వహించాల్సి డిగ్రీ పరీక్షను 6న ఉదయం నిర్వహిస్తున్నామన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఇంటిగ్రేటెడ్ పీజీ విద్యార్థులకు ఈనెల 9న ఉదయం పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు వారి వారి తేదీల్లో పరీక్షలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

రక్తదానం అభినందనీయం

ప్రజాశక్తి - కడప అర్బన్ : దూదేకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది డిసెంబర్ ఒకటో తేదీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నర్సింహారెడ్డి పేర్కొన్నారు. సోమవారం పాత కలెక్టరేట్ ఎదుట దూదేకుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 15వ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను కొనసా గిస్తూ ఉండడం అభినందనీయమని చెప్పారు. దూదేకులు, ముస్లింలు కలసి మెలసి ఉండడం మంచి పరిణామం అని తెలిపారు. మన్సూరు అక్బర్‌కు రాష్ట్రస్థాయి పదవి ఇచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. రక్తదానం ఆపదలో ఉన్న వారికి ప్రాణదానంతో సమానమని చెప్పారు. భవిష్యత్తులో తమ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. దూదేకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మన్సూరు అక్బర్ మాట్లాడుతూ సమాజంలో అందరినీ కలుపుకుని ముందుకు వెళుతున్నామని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం హర్షణీయమని చెప్పారు. కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ చైర్మన్ ముక్తియార్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు అమీర్ బాబు, కార్యనిర్వాహక కార్యదర్శులు హరి ప్రసాద్, గోవర్ధన్‌రెడ్డి, ఆయిల్ మిల్లు ఓబులేసు, బి.ఎం.బాష, ఇమామ్, బాబయ్య, నాగూర్, నజీర్, బ్రహ్మయ్య చాగల మర్రి బ్రహ్మయ్య, బద్వేల్ అమీర్ సాబ్, మైదుకూరు మస్తాన్, ఖాజీపేట వీరయ్య, పులివెందుల మస్తాన్, షరీఫ్, జమ్మలమడుగు దస్తగిరి, రాయ చోటి సిద్దయ్య, తాడిపత్రి అబ్దుల్ రజాక్, సయ్యద్ ముర్షద్ బాబా, సంఘం జాకీర్, ఆమూరి బాలదాసు, తాహిరుల్లా ఖాద్రి, కొండా సుబ్బయ్య, వైద్యులు, భోగాపార్వతమ్మ రక్తదాన కేంద్రం పాల్గొన్నారు.

దాతను అభినందిస్తున్న టిడిపి నాయకులు

ఐఆర్‌ను వెంటనే ప్రకటించాలి : బిటిఎ

ప్రజాశక్తి - కడప అర్బన్



మాట్లాడుతున్న మేకల శివార్జున

కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తుందని ఇంతవరకు ఐఆర్ ప్రకటించకపోవడం బాధాకరమని బహుజన టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మేకల శివార్జున అన్నారు. సోమ వారం యూనియన్ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఐఆర్ ప్రకటిస్తామని, మంచి పిఆర్‌సి ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీ మేరకు వెంటనే 30 శాతం ఐఆర్ ప్రకటించాలని కోరారు. పిఆర్‌సి కాల పరిమితి గడిచి పోయి రెండు సంవత్సరాల ఆరు నెలలు అవుతున్నా ఇంతవరకు కమిటీ వేయక పోవడం బాధా కరమన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఎలు వెంటనే చెల్లించాలని కోరారు. కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రధాన పాత్ర వహించారని తెలిపారు. వారి సంక్షేమాన్ని పట్టించుకోవడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఉద్యోగులు వారధి లాంటివారని, సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ఆశయాలు, లక్ష్యాలు నెరవేర్చడంలో ఉద్యోగులు ప్రముఖ పాత్ర వహిస్తారని చెప్పారు. అటువంటి వారి ఆర్థిక విషయాలలో ప్రభుత్వం చొరవ చూపి ఆర్థిక అంశాలు పరిష్కరించాలని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ముఖ్యమంత్రి చర్చించి పెండింగ్ డిఎలు, ఐఆర్, పిఆర్‌సి కమిటీ వేయడం అన్ని రకాల బకాయిల పైన సమగ్రంగా చర్చించి ఏ ఉద్యోగికి ఎంత మొత్తం రావాలో వారి పే స్లిప్ లలో పొందుపరచాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ట్రెజరర్ ఎ. రాజబాబు, కడప జిల్లా అధ్యక్షులు ఎం. గంగరాజు, జిల్లా కార్యదర్శి కె. జయరాం పాల్గొన్నారు.

ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను
కడప జిల్లాలోనే కొనసాగించాలి

ప్రజాశక్తి-ఒంటిమిట్ట

రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా కడప జిల్లాలో ఉన్న ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో విలీనం చేయడంతో రెండు మండలాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని, ఈ రెండు మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించాలంటూ ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారని వైసిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో ఒంటిమిట్ట మండల అధ్యక్షులు టక్కోలు శివారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి, రాష్ట్ర మాజీ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి తహశీల్దార్ దామోదర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాలను అన్నమయ్య జిల్లాలో విలీనం చేయడం 95 శాతం ప్రజలు వ్యతిరేకిస్తున్నారన్నారు. దీంతో మండలాల విభజనపై ప్రజా తీర్పును రాష్ట్ర ప్రభుత్వం గౌరవించి విలీనం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. లేకుంటే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మండలాలను కడప జిల్లాకు తిరిగి తెచ్చుకుంటామని చెప్పారు. సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లా నుంచి అన్నమయ్య జిల్లాలో కలిపితే కడప జిల్లా ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రాన్ని దూరం చేసినట్లే నని రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వరి అన్నారు. రాజులకాలం నటి చారిత్రక కట్టడమైన సిద్ధవటం కోట ఎంతో ప్రాచీనం పొందింది అలాంటి కోట ఉన్న సిద్ధవటం మండలాన్ని అన్నమయ్య జిల్లాలో కలిపితే కడప జిల్లాకు ఉన్న ప్రాముఖ్యత తగ్గిపోతుందన్నారు. కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్‌కు ఎం.సంధ్యారాణి ఎంపిక

ప్రజాశక్తి - కడప అర్బన్ : కడప ప్రభుత్వ వైద్య కళాశాల పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థి డాక్టర్ ఎం సంధ్యారాణి, డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ పీజీ పరీక్షలలో అనస్థీషియా విభాగానికి చెందిన పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థిని డాక్టర్ ఎమ్ సంధ్యా రాణి రాష్ట్రంలోనే అత్యధిక మార్కులు(637/800) సాధించడంతో యూనివర్సిటీ గోల్డ్ మెడలకు ఎంపిక అయినట్లు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జమున పేర్కొన్నారు.

హోరాహోరీగా జోనల్ క్రికెట్ మ్యాచ్‌లు

ప్రజాశక్తి - కడప

జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎసిఎ అండర్ -14 ఇంటర్ జోనల్ క్రికెట్ మ్యాచ్ జోరుగా సాగుతున్నాయి. వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో సోమవారం రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్, సౌత్ జోన్ విన్నర్స్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచిన రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన సౌత్ జోన్ విన్నర్స్ జట్టు 72. 0 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. ఆ జట్టులోని మొహమ్మద్ ఇజ్వార్ 89 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. రక్షణ సాయి 51 పరుగులు చేశాడు. రెస్ట్ ఆఫ్ సెంట్రల్ జోన్ జట్టులోని ఉనయిస్ మూడు, నాగ వెంకట జత్విక్ నాలుగు వికెట్లు తీసుకున్నారు. కెఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో నార్త్ జోన్ విన్నర్స్, సెంట్రల్ జోన్ విన్నర్స్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచిన సెంట్రల్ జోన్ విన్నర్స్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన నార్త్ జోన్ విన్నర్స్ జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 90.0 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 272 పరుగులు చేసింది. ఆ జట్టులోని అక్షిత్ రెడ్డి బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించాడు. 237 బంతులను ఎదుర్కొని 18 బౌండరీల సహాయంతో 137 పరుగులు (సెంచరీ) చేసి నాటౌట్ గా నిలిచాడు. విగ్నేష్ 49 పరుగులు చేశాడు. సెంట్రల్ జోన్ విన్నర్స్ జట్టులోని రామ్ కిరణ్ విన్నీ నాలుగు, సిద్ధిక్ రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన సెంట్రల్ జోన్ విన్నర్స్ జట్టు ఆట ముగిసే సమయానికి ఒక ఓవర్ బ్యాటింగ్ చేసి పరుగులేమి చేయలేదు. కెఒఆర్ఎం క్రికెట్ మైదానంలో రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్, రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. టాస్ గెలిచిన రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన రెస్ట్ ఆఫ్ సౌత్ జోన్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 69.5 ఓవర్లలో 181 పరుగులకు అన్ని వికెట్లు కోల్పోయింది. ఆ జట్టులోని సాయి కృష్ణ చైతన్య 88, తాహీర్ 46 పరుగులు చేశారు. రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టులోని నందన్ కృష్ణ సాయి 2, దీక్షిత్ 2 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్ ప్రారంభించిన రెస్ట్ ఆఫ్ నార్త్ జోన్ జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 21.0 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 62 పరుగులు చేసింది. ఆ జట్టులోని పండిత్ 36 పరుగులు చేశాడు.

హెచ్ఐవి ప్రభావితుల పట్ల వివక్ష చూపరాదు

- సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు

సమాజంలో హెచ్ఐవి ప్రభావితుల పట్ల వివక్షను పూర్తిగా తొలగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని సీనియర్ సివిల్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ ఆధ్వర్యంలో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో కడప మున్సిపల్ కార్యాలయం నుంచి డిఎంహెచ్ఒ కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిఎంహెచ్ఒ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ సివిల్ మాట్లాడుతూ హెచ్ఐవి ప్రభావితులు కూడా చట్టపరంగా సమాన హక్కులు కలిగినవారేనని, ఈ హక్కులను 2017 సవరణ చట్టం బలపరుస్తుందన్నారు. సమాజంలో హెచ్ఐవి ప్రభావితుల పట్ల వివక్షను పూర్తిగా తొలగించడం మన అందరి బాధ్యత అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ వర్ష పరిస్థితులు ఉన్నప్పటికీ కళాశాలలు, వైద్య సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున పాల్గొనడం అభినందనీయం అన్నారు. అధికారులు ప్రజలను హెచ్ఐవి పై అవగాహన పెంపొందించుకోవాలని, అపోహలు, వివక్షలు నిర్మూలించాలని, ప్రభుత్వ ఆరోగ్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు హెచ్ఐవిపై సరైన అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమన్నారు. ప్రభుత్వ ఆరోగ్య సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా ప్రోగ్రాం అధికారి భాస్కర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి 95-95-95 లక్ష్యాల సాధన కోసం నిరంతర చర్యలు చేపడుతోందన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత హెచ్ఐవి పరీక్షలు, కౌన్సిలింగ్ సేవలు, ఏ.ఆర్.టీ. చికిత్సలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన వాలంటీర్లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలకు సర్టిఫికెట్లు, గుర్తింపు షీల్డ్‌లు అందజేశారు. హెచ్ఐవి వారికి న్యూట్రిషన్ (పౌష్టికాహారం) అందిస్తున్న భారతి, వికాశిత ఫౌండేషన్ వారిని సన్మానించారు. సమావేశంలో డెమో భారతి, రిటైర్డ్ హెచ్ఇఒ గుణశేఖర్, సిఎస్‌సి ప్రెసిడెంట్ ఉష రాణి, ప్రివెన్షన్ ఆఫీసర్ ఆనంద్ కుమార్ పాల్గొన్నారు. **రిమ్స్‌లో అవగాహన..**ప్రపంచ హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా కడప నగర శివారులో ఉన్న రిమ్స్ హాస్పిటల్‌లో ఎయిడ్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చర్మవ్యాధుల విభాగాధిపతి డాక్టర్ పెంచలయ్య, మాట్లాడుతూ ఎయిడ్స్ గురించి ప్రజలందరూ అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులు తగిన పరీక్షలు చేయించుకుని ఎఆర్‌టి మందులు వాడాలని సూచించారు. ఎఆర్‌టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష మాట్లాడుతూ ఖరీదైన మందులు ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని చెప్పారు. కార్యక్రమంలో చర్మవ్యాధులు విభాగం నుండి డాక్టర్ నరోత్తంరెడ్డి, విజయ్ కుమారి, సురేష్, పీజీ వైద్యులు, నర్సులు, సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించండి

ప్రజాశక్తి - కడప అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజురీయంబర్స్‌మెంట్‌ను తక్షణమే చెల్లించాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ డిమాండ్ చేశారు. సోమవారం కడప నగరంలోని మృత్యుంజయకుంటలో ఉన్న సిపిఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఫీజురీయంబర్స్‌మెంట్ చెల్లించకపోవడం వల్ల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ఫీజురీయంబర్స్‌మెంట్‌ను సక్రమంగా చెల్లించే చర్యలు చేపట్టడంలో ఘోరంగా విఫలమైందన్నారు. కళాశాల యాజమాన్యాలకు చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం వల్ల విద్యార్థుల తల్లిదండ్రుల పైన ఒత్తిడి పెరుగుతుందన్నారు. కళాశాలలు విద్యార్థుల తల్లిదండ్రుల మీద ఒత్తిడి తీసుకొనున్నాయని ఫీజులు చెల్లించకపోతే పరీక్షలు రాయించబోమని ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి అటు తల్లిదండ్రులకు, ఇటు యాజమాన్యాలకు ఇబ్బంది లేకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దస్తగిరిరెడ్డి, పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డి, నరసింహ పాల్గొన్నారు.

ఎఎన్ఎంలకు ఉద్యోగోన్నతులు కల్పించాలి

ప్రజాశక్తి-కడప అర్బన్

ఎఎన్ఎంలకు ఉద్యోగోన్నతులు కల్పించాలని ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు కోరారు. సోమవారం కడప రీజినల్ డైరెక్టర్ డాక్టర్ రామగిడ్డయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ కేడర్ ప్రమోషన్స్ చాలా రోజుల నుంచి పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. ఆరోగ్య కార్యకర్తల నుంచి మహిళా సూపర్‌వైజర్లుగా ప్రమోషన్లు కల్పించాలని చెప్పారు. ఏళ్లుగా సర్వీసులో ఉన్నా ఉద్యోగోన్నతులు దక్కలేదని పేర్కొన్నారు. ఆర్‌డి స్పందిస్తూ సీనియార్టీ లిస్టు తయారుచేసి ఉద్యోగోన్నతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, అనంతపురం జిల్లా అధ్యక్షులు వి.చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి డి.చంద్ర మోహన్, జిల్లా కార్యదర్శి నిత్యపూజయ్య, సొసైటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రొద్దుటూరు అధ్యక్షులు రామ సుబ్బయ్య, జిల్లా మహిళా చైర్మన్ యస్. జమీల బేగం, జిల్లా నాయకులు లక్ష్మీనరసమ్మ, రాజేశ్వరి, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.

అధ్యాపకురాలు చెన్నా సుమలతకు డాక్టరేట్

ప్రజాశక్తి - కడప అర్బన్



బాలాజీ నగర్‌కు చెందిన భౌతిక శాస్త్ర అధ్యా పకురాలు చెన్నా సుమలతకు డాక్టరేట్ దక్కింది. విజయవాడలోని వడ్డేశ్వరంలో ఉన్న కెఎల్ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. ప్రొఫెసర్ ఎమ్.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సుమలత భౌతికశాస్త్ర విభాగంలో" ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ది చేంజ్ ఇన్ స్ట్రక్చరల్ లుమినిసేన్స్ ప్రాపర్టీస్ ఆఫ్ డైస్పోజియం, టెర్బియం-డైస్పోజియం, టెర్బియం అయాన్స్ డంప్డ్ జింక్ బిస్మత్ బేరియం బోరో ఫ్లోరో టెల్యూరైట్ గ్లాసెస్ ఫర్ లేజర్ అప్లికేషన్స్' అనే అంశంపై పరిశోధన చేశారు. ఈనేపథ్యంలో కెఎల్ విశ్వవిద్యాలయం చెన్నా సుమలతకు డాక్టరేట్ ప్రదానం చేసింది. డాక్టరేట్ పొందడం చాలా సంతోషంగా ఉందని అధ్యాపకురాలు తెలిపారు. డాక్టరేట్ వచ్చేందుకు సహకరించిన ప్రొఫెసర్ ఎం. వెంకటేశ్వర్లకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తల్లిదండ్రులు, సహచర అధ్యాపకులతో పాటు పలువురు డాక్టరేట్ పొందిన సుమలతను అభినందించారు.

పంటల బీమా చేయించుకోవాలి

ప్రజాశక్తి -కాశినాయన : పంటల బీమా చేయించుకుని నష్టపరిహారం పొందేందుకు ప్రతి రైతు ముందుకు రావాలని వ్యవసాయ అధికారి చంద్రమోహన్ తెలిపారు సోమవారం మండల కేంద్రమైన నరసాపురంలో రబీ 2025-26కు గాను 'ప్రధాన మంత్రి పసల్ బీమా యోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎఒ మాట్లాడుతూ ప్రతి రైతూ రబీలో సాగు చేసిన పంటకు బీమా చేయించుకోవాలని సూచించారు. .పంటల వారిగా ఒక ఎకరానికి రైతు నువ్వులు పంటకు రూ.180, వేరుశనగ రూ. 480, పెసలు రూ. 270, జొన్నలు రూ. 315, వరి రూ. 630, పొద్దుతిరుగుడు రూ. 300, శనగలు రూ. 480 చెల్లించాలన్నారు. రైతు సోదరులు మీ సేవ సెంటర్ల ద్వారా ప్రీమియం చెల్లించవలసిందిగా సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి. రవి, నరసాపురం విఎఎ మధు, ఇన్సూరెన్స్ ప్రతినిధి, రైతులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి- కడప అర్బన్ : కడప నియోజకవర్గంలోని 11వ డివిజన్ మృత్యుంజయ కుంటలో సోమవారం ఉదయం 6 గంటల నుంచి కడప నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవి ఆదేశాల మేరకు కడప నగర ఉపాధ్యక్షుడు గౌతమ్ కుమార్, 11వ డివిజన్ ఇన్‌ఛార్జి జి.ఎస్. శ్రీనివాసరాజు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నగర ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళుతూ ప్రతినెల 1వ తారీకు పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు. డివిజన్ ఇన్‌ఛార్జి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కడప నియోజవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే మాధవి పూర్తిస్థాయిలో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకెళున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రరాజు, 218 బూతు ఇన్‌ఛార్జి జి.వేణుగోపాల్, విశ్వనాథ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన చైర్మన్‌ను అభినందిస్తున్న సొసైటీ సిబ్బంది, డైరెక్టర్లు

రైతుల అభ్యున్నతే లక్ష్యం

- సింగిల్ విండో చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

అంకాలమ్మ గూడూరు ప్రాథమిక సహకార పరపతి సంఘం పరిధిలోని రైతుల అభ్యున్నతే తమ లక్ష్యమని నూతన చైర్మన్ పీజీ రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురం సొసైటీ కార్యాలయంలో సోమవారం ఆయన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు తమ సొసైటీ పరిధిలో విరివిగా రుణాలు అందజేసి, వారి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా అర్హత కలిగిన ప్రతి రైతుకూ పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, ఇతర రుణాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సొసైటీ సీఈఓ సలాం, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి

ప్రత్యేక హోదాపై పోరాటం చేయాలి

ప్రజాశక్తి - వేంపల్లె

పార్లమెంటులో జరిగే శీతాకాల సమావేశాల్లో ప్రత్యేకహోదాపై ఎపి పార్లమెంటు సభ్యులు పోరాటం చేయాలని పిసిసి అధికార ప్రతినిధి తులసిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా ఆనాటి యుపిఎ ప్రభుత్వం నవ్యాంధ్రప్రదేశ్‌కు మూడు వరాలు ఇచ్చిందన్నారు. వాటిని అమలు చేసి ఉంటే ఈ నాటికి నవ్యాంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రగా మారి ఉండేదన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడే నవ్యాంధ్రప్రదేశ్‌లో అయిదేళ్ల పాటు ప్రత్యేకహోదా అమలు చేయాలని ఆనాటి ప్రధాని మన్మోహన్ సింగ్ పార్లమెంట్ సాక్షిగా ప్రకటన చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి కడు దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నాయన్నారు. తుపానుల వల్ల రాష్ట్రానికి అపారమైన నష్టం జరిగిందని, ఇంతవరకు కేంద్రం నుంచి పైసా సాయం లేదని విమర్శించారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎపిఎం ఎస్తేరు రాణి

మహిళ సంఘాలకు రూ.18 కోట్లు రుణాలు

ప్రజాశక్తి - చక్రాయపేట

స్థానిక మండల వెలుగు కార్యాలయంలో మహాసభ నూతన మండల సమైక్య ఎన్నిక ఏపిఎం ఏస్తేరు రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. వెలుగు కార్యాలయంలో సోమవారం మహిళ మండల సమాఖ్య మండల అధ్యక్షురాలిగా సురభి వివో-1 సంధ్యారాణి, కార్యదర్శిగా చిలేకంపల్లె వివో-1 నారాయణమ్మ, కోశాధికారిగా చిలేకంపల్లె వివో-3 రాణి, ఉపాధ్యక్షులుగా లక్ష్మమ్మ, ఉప కార్యదర్శిగా అమిరున్‌ను ఎన్నుకున్నట్లు ఎపిఎం తెలిపారు. మండలంలోని ఎపిజిబిల నుండి రూ.10కోట్లు, ఎస్‌బిఐ బ్యాంకు నుండి రూ.రెండు కోట్ల పైగా డ్వాక్రా సంఘాల సభ్యులకు రుణాలు అందించారని తెలిపారు. మహిళలను చైతన్యవంతం చేశారని, బ్యాంకు సిబ్బందికి ఆమె ప్రత్యేక కృతజ్ఞతాభినందనలు తెలిపారు. ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ మేనేజర్ సురేష్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ నుండి రూ.6కోట్లుకుపైగా మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చామన్నారు. ఈ మొత్తాన్ని సకాలంలో చెల్లించుకుంటూ మరింత పెంచుకునేందుకు ప్రతి సంఘం సభ్యులు కృషి చేయాలన్నారు. వివిధ రకాల రుణాలు తీసుకున్న ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేసుకోవాలని సంఘాల సభ్యులకు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మస్తాన్‌రెడ్డి, ప్రతాప్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం మంచి దిగుబడి, మంచి ఆహార పదార్థాలను అందిస్తుందని వివరించారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. అనంతరం గత సంవత్సరంలో మండల సమైక్య అధ్యక్షురాలుగా నాగమణిని, కోశాధికారి విజయలక్ష్మిని శాలువాతో సత్కరించారు. 2025-26 బడ్జెట్లపై చర్చించారు. కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల సిసి గౌస్, అకౌంటెంట్ కవిత, సరస్వతి, సీసీలు రాజన్న, కరుణాకర్, నాగేశ్వరరావు, మహేష్, వివోఏలు, వివోలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రముఖ వైద్యులు రంగసింహ మృతి

ప్రజాశక్తి - చాపాడు (మైదుకూరు)

మైదుకూరు పట్టణంలో ప్రముఖ వైద్యులు, పురపాలక మెదటి చైర్మన్ డాక్టర్ సిఎన్ రంగసింహ(78) సోమవారం వయో భారంతో మృతి చెందారు. వైద్య వృత్తిలో ఎన్నో ఏళ్లపాటు మైదుకూరు ప్రాంత వాసులకు సేవలందించిన రంగసింహ సౌమ్యుడుగా సుపరిచితులు. మైదుకూరు మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత మొదటిసారిగా జరిగిన ఎన్నికల్లో ఆయన టిడిపి తరపున చైర్మన్‌గా ఎన్నికయ్యారు. మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. రంగసింహ మృతి పట్ల ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, వైసిపి నాయకులు ఆర్‌వి సుబ్బారెడ్డి, జ్వాలా నరసింహ శర్మ, పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం దహన సంస్కారాలు నిర్వహించేందుకు ఆయన బంధువులు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేయాలి

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, వైద్య సిబ్బంది

ప్రొద్దుటూరులో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ఎయిడ్ సమాజం కోసం అందరం కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఖాజా మోయిద్దీన్ సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా సోమవారం పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి పూల అంగళ్ల కూడలి వరకు విద్యార్థులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలచే ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రెసిడెన్షియల్ ఆఫీసర్ డాక్టర్ నవీన్, మెడికల్ ఆఫీసర్ శాంతకుమార్, డిపిఎం సుబ్బారెడ్డి, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సతీష్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్న, కౌన్సిలర్లు వెంకటసుబ్బయ్య, బాదల్ వల్లి, సుమలత, సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, సభ్యులు రాఘవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

వేంపల్లె : హెచ్ఐవి ఎయిడ్స్‌కు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని ప్రభుత్వ వైద్యులు సాగర కుమారి పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు వైద్య ఆరోగ్య సిబ్బంది, శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తాళ్లపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిహారిక, డాక్టర్ వైద్యనాథ్, సిహెచ్ఓ వెంకటరత్నం, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ షఫీవున్నిసా బేగం, ఎంపిహెచ్ఇఓ ఫక్రుద్దీన్, సూపర్‌వైజర్ అరుణ దేవి, అంకయ్య, ఐసిటిసి కౌన్సిలర్ ఆంజనేయులు, ఓఆర్‌డబ్ల్యూ పుష్ప రాజ్, రెడ్డప్ప, విద్యార్థులు పాల్గొన్నారు.

చాపాడు (మైదుకూరు) : ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు ఏఆర్‌టీ మందులు వాడి ఆరోగ్యంగా ఉండాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ మల్లేష్ తెలిపారు. ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా మైదుకూరు హైస్కూల్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. నాలుగు రోడ్ల కూడలిలో మానవ హారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కృష్ణాపురం వైద్యశాల డాక్టర్ ఆయిషా, సూపర్వైజర్ వీరాంజనేయులు, వెంకటేశ్వర్లు, ఐసిటిఎస్ కౌన్సిలర్‌లు ఎంవి ప్రసాద్, సుబ్రమణ్యం, పర్యవేక్షకులు రమేష్, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండూరు : ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ ఆరిఫుల్లా ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయమ్మ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటైన్ ఆఫీసర్ మల్లయ్య, సూపర్‌వైజర్ శశికళ, ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : సమాజంలో ప్రతి ఒక్కరు ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు పిలుపునిచ్చారు. సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సోమ వారం వైఎంఆర్ కాలనీలో ప్రపంచ ఎయిడ్స్ నిరోధక దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శిరిడి సొసైటీ అధ్యక్షులు ఎన్వి సుబ్బారెడ్డి, కార్య దర్శి చెన్నమ్మ, సభ్యులు రమణమ్మ, నరసింహారెడ్డి, గంగాభవాని పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : ఎయిడ్స్ రాకుండా జాగ్రత్తలు వహించడం పట్ల అవగాహన కలిగి ఉండాలని చిలమకూరు వైద్యాధికారులు సాయి చరితారెడ్డి, గణేష్‌రెడ్డి తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం చిలమకూరు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాగముని రెడ్డి, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బద్వేల్: మండలంలోని తోట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ జి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 'నా ఆరోగ్యం-నా హక్కు' గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ శంభు ప్రసాద్, కమిటీ హెల్త్ ఆఫీసర్ కె చంద్రావతి, ఆరోగ్య అధికారులు, ఆశా కార్యకర్తలు, ప్రైమరీ హెల్త్ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

బద్వేలులో వైద్య సిబ్బంది..

పెంచలయ్య హంతకులను కఠినంగా శిక్షించాలి

మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్‌కుమార్

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

డివైఎఫ్ఐ నెల్లూరు నగర నాయకులు పెంచలయ్యను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సిపిఎం మండలశాఖ కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. స్థానికంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలు కావద్దని, చెడు వ్యాసానాలకు గురై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని తన ఆటపాటలతో యువతను చైతన్యం చేస్తున్న పెంచలయ్యను హత్య చేయడం దారుణమన్నారు. కిరాయి గుండాలు, గంజాయి విక్రయ ముఠా సభ్యులు దారుణంగా హత్యకు చేయడం అమానుషమన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో గంజాయి విక్రయాలను అడ్డుకుంటామని, డ్రగ్స్ అంతం చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పత్రికలకు ప్రక టనలు విడుదల చేస్తున్నారే తప్ప, ఆ దిశగా పోలీస్ శాఖ పనిచేస్తున్న దాఖలాల్లేవన్నారు. ప్రతినిత్యం ఏదో ఒకచోట గంజాయి, డ్రగ్స్ సేవించి యువత రోడ్లపై తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు సోషల్ మీడియాలో కథనాలు ప్రచురితం అవుతూనే ఉన్నాయన్నారు. ఇప్పటికైనా పోలీస్ యంత్రాంగం స్పందించి జిల్లాలో గంజాయి, డ్రగ్స్ విక్రయాలను అడ్డుకునేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గంజాయి అమ్ముతున్న ముఠా నాయకులను తక్షణమే అరెస్టు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాన గోవింద్, ఎర్రంపల్లి అజయ్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పొలాల్లో పంటకోత ప్రయోగం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ప్రకృతి వ్యవసాయ పొలాల్లో పంట కోత ప్రయోగం చేశామని డిపిఎం ప్రవీణ్‌కుమార్ తెలిపారు. మండలంలోని అంబవరం, గూడెం చెరువు గ్రా మాల్లో సోమవారం ఆయన డిపిఎం ఆధ్వర్యంలో ప్రయోగం చేశారు. అంబవరంలో ఎన్.లక్ష్మీదేవి, గూడెంచెరువులో సివి రమేష్ వరి పొలంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ లక్ష్మీదేవి పొలంలో ఐదు ఇంటూ ఐదులో 17.227కిలోలు దిగుబడి వచ్చిందన్నారు. అంటే ఒకక ఎకరాకు 37 బస్తాలు వస్తాయని అంచనా అన్నారు. గూడెంచెరువు గ్రామంలో రమేష్ వరి పొలంలో అయిదు ఇంటూ అయిదులో 19.165కిలోలు వచ్చిందన్నారు. ఈ ప్రకారం ఎకరాకు 40 బస్తాలు అవుతాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల పొలం, ప్రజల ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. జమ్మ లమడుగు మండల క్యాడర్ అందరూ ప్రతి ఒక్క రైతుతో చేయించాలని సూచించారు. ఆరుతడి విధానంలో పొలానికి నీరు పెట్టడం, ఆరబెట్టడం వల్ల నీటి వినియోగం, కరెంట్ వినియోగం తగ్గి దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులందరూ ప్రకృతి వ్యవసాయం విధానంలో ఎ గ్రేడ్ మోడల్, ఏటీఎం మోడల్‌లు కూడా తమ పొలాల్లో వేసుకోవాలని తెలిపారు. పంట కోత ప్రయోగంలో ఎన్ఎఫ్‌వై పి.భరత్, ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి, ఎంటి శ్యామ్ సుందర్, మెంటార్ లక్ష్మి, యూనిట్ ఇన్‌ఛార్జిలు బాలనారాయణ, రమేష్, ఐసీఆర్పీలు చంద్ర ఓబుళరెడ్డి, ఎన్. ఎఫ్.ఐ పూజిత మరియు రైతులు పాల్గొన్నారు.

పంట ప్రయోగం చేస్తున్న డిపిఎం ప్రవీణ్ కుమార్, ఎన్ఎఫ్ రైతులు

రబీ పంటల బీమాను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎఒ దేవి పద్మలత

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పంటల బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎఒ దేవి పద్మలత సూచించారు. 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి విధి విధానాల పోస్టర్‌లను సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పథకం కింద వర్తించే పంటలు సాగు చేసిన రైతులు తమ వాటగా 1.5శాతం ప్రకారం చెల్లించాలన్నారు. నూగు పంట ఎకరాకి రూ.180, వేరుశనగకు రూ.480, పెసరకు రూ. 270, జొన్నకు రూ.315, మినుముకు రూ.285, వరికి రూ.630, పొద్దుతిరుగుడుకు రూ.300, శనగకు రూ.480 చెల్లించాలని తెలిపారు. ఈనెల 15లోగా ప్రీమియం నమోదు చేసుకోవాలని ఆమె తెలిపారు. జనరల్ సెంట్రల్ ఇన్సూరెన్స్ కంపెనీ సిబ్బంది శ్రీను, రైతులు పాల్గొన్నారు.

పులివెందుల రూరల్: ఈనెల 15లోపు రబీలో సాగుచేసిన పంటలకు బీమా చెల్లించుకోవాలని పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో సూచించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం ద్వారా రైతులు రబీలో పండించే వివిధ రకాల పంటలు నువ్వులు, వేరుశనగ, పెసర, జొన్న, మినుము, వరి, పొద్దుతిరుగుడు, శనగ పంటలకు సంబంధించి రైతులు ప్రీమియం చెల్లించాలన్నారు. ఆధార్ కార్డు, భూమి పత్రం, కౌలు రైతుల ధ్రువీకరణ పత్రం, పంట సాగు చేసినట్లు సంబంధిత రైతు సేవ కేంద్రాల సిబ్బంది ద్వారా జారీ అయిన పత్రం, బ్యాంకు ఖాతా వివరాలు మీసేవ కేంద్రాల్లో అందజేయాల్సి ఉందన్నారు. చెల్లించాల్సిన ప్రీమియం ఎకరానికి నువ్వులు రూ.180, వేరుశనగ రూ.480, పెసర రూ.270, రూ.జొన్న 315, మినుము రూ.285, వరి రూ.630, పొద్దుతిరుగుడు రూ.300, సెనగ రూ.480 చెల్లించాలన్నారు.

మొదటి బహుమతి అందుకుంటున్న కె.భవ్యశ్రీ రెడ్డి

బాలోత్సవంలో రవితేజ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

నవంబర్ 29, 30 తేదీల్లో కడపలో నిర్వహించిన బాలోత్సవం కార్యక్రమంలో పులివెందుల రవితేజ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 9వ తరగతి కె.భవ్య శ్రీరెడ్డి వేస్ట్ అండ్ బెస్ట్ అనే పోటీలో మొదటి బహుమతి, 8వ తరగతి ఎస్.ముస్కిన్ వల్లి ఈజీ రైటింగ్ తెలుగులో మూడో బహుమతి సాధించారు. 3వ తరగతి టి.హిమ వందన ఇంగ్లీష్ రైమ్స్ పోటీలో మూడో బహుమతి గెలుచుకున్నారు. 9వ తరగతి గంగా శ్రీనిధి తెలుగు డిటెక్షన్ బహు మతి సాధించారు. వీరిని సోమవారం కరస్పాండెంట్ జనార్దన్‌రెడ్డి అభి నందించారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - వేంపల్లె

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఎ వెలుగు కో-ఆర్డినేటర్ చంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ శిక్షణను ఉచితంగా ఇస్తున్నట్లు చెప్పారు. శిక్షణ పొందిన నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతకు 90 రోజుల శిక్షణ ఇవ్వడంతోపాటు ఆ సమయంలో ఉచిత వసతి, యూనిఫాం, స్టడీ మెటీరియల్ ఉచితంగా ఇస్తారన్నారు. రిటైల్ సేల్స్ అసిస్టెంట్ అనే శిక్షణలో స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ ఫండమెంటల్ నేర్పించనున్నట్లు తెలిపారు. వేంపల్లె, చక్రాయపేట మండలాల ఆసక్తిగల యువతీ, యువకులు తమ బయోడేటాతో 83744 91240ని సంప్రదించాలని ఆయన కోరారు.

నేటి నుంచి వేరుశనగ విత్తనాల నమోదు ప్రారంభం

ప్రజాశక్తి - వేముల

మంగళవారం నుంచి మండలంలోని రైతు సేవా కేంద్రాల వద్ద సబ్సిడీ వేరుశనగ కాయల నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని, మూడు రోజుల పాటు జరగనున్నట్లు ఎఒ జిపి ఓబులేసు పేర్కొన్నారు. స్థానిక రైతు సేవ కేంద్రాల వద్ద ఉదయం 10 గంటల నుంచి నమోదు చేస్తారన్నారు. వేముల మండలానికి మొత్తం 150 క్వింటాళ్లు వేరుశనగ కాయలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. వీటిని 40 శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేస్తామన్నారు. క్వింటాల్ పూర్తి ధర రూ.9,200 కాగా సబ్సిడీ రూ.3,680 పోనూ రైతు వాటా రూ.5,520 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఒక్కో రైతుకు కనిష్టంగా 30 కిలోలు.. గరిష్టంగా 90 కిలోల కాయలు అందజేస్తామని వివరించారు. మండల వ్యాప్తంగా వేరుశనగ పంట సాగు చేసే రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ఫోన్ నెంబర్‌ను సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో నమోదు చేసుకొని డబ్బులు చెల్లించాలని సూచించారు. నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

4న వేంపల్లె మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లె మండల సర్వసభ్య సమావేశం ఈనెల 4న నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కుళాయమ్మ తెలిపారు. స్థానిక వైఎస్ఆర్ సభా భవనంలో గురువారం ఉదయం 10 గంటలకు ఎంపిపి లక్ష్మి గాయత్రి ఆధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య, ఆరోగ్య శాఖ, తాగునీరు, పారిశుధ్యం, పౌర సరఫరాల, వ్యవసాయం, విద్యాశాఖ, విద్యుత్, ఉపాధి హామీ పథకం, గృహ, వెలుగు, ఉద్యానవనం, రోడ్డు భవనాల శాఖలపై సమీక్ష ఉంటుందన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలు తీసుకొని సమావేశానికి హాజరుకావాలని ఆమె కోరారు. ప్రజాప్రతినిధులు సమావేశానికి తప్పక హాజరుకావాలన్నారు. ప్రజా సమస్యలపై చర్చించాలని కోరారు.

పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

సూచనలిస్తున్న ఎంపిడిఓ శ్రీనివాసరెడ్డి

సింహాద్రిపురం : గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేకదృష్టి సారించాలని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండ లంలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నేపథ్యంలో మురుగు కాలువలలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని గ్రామాల్లో మురుగనీరు సిమెంట్ రోడ్లపైకి వస్తోందన్నారు. దీనిపై చర్యలు తీసు కోవాలన్నారు. డిప్యూటీ ఎంపిడిఒ సురేష్, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

వెండి కిరీటం వితరణ

ప్రజాశక్తి - వేంపల్లె : కడప-పులివెందుల బైపాస్ రోడ్డులో అయ్యప్ప స్వామి ఆలయానికి వేంపల్లెకు చెందిన మల్లె రవిశేఖర్ అనే వ్యక్తి రూ.లక్ష విలువ చేసే వెండి కిరీటాన్ని తయారు చేయించారు. సోమవారం రవిశేఖర్ ఇంటి నుండి మేళాతాళాలతో అయ్యప్పస్వామి ఆలయం వద్దకు వెండి కిరీటంతో గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నరసింహారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

రూ.1.20 లక్షలు పలికిన లడ్డూ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

శీమిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో సోమ వారం అయ్యప్ప స్వామి మండలలో భాగంగా లడ్డూను వేలం వేశారు. వైసిపి పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పోరెడ్డి జస్వంత్‌రెడ్డి, తుపాకుల మహేంద్ర, కొండయ్య, ఇంద్రసేన రెడ్డి కలిసి వేలంలో లడ్డూను రూ.1.20లక్షకు పాడారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM

O.S. No. 187/2025

Andhra Pragathi Grameena Bank, Represented by its Branch Manager, Peddacheppali Branch, Peddacheppali, Kadapa District. **...Plaintiff**

Vs

1) Sriram Seenu @ S. Sreenivasulu, S/o. S. Chala pathi, Hindu, aged about 46 years, Agriculture & Business, residing at D.No.2/65, Venkatapuram Village, Podadurthy Post, Kamalapuram Mandal, Kadapa District.

2) Sreeram Chinna Krishnaiah, S/o. S. Pedda Abbi Reddy, Hindu, aged about 46 years, Agriculture & Business, residing at D.No.2/62, Venkata puram Village, Podadurthy Post, Kamalapuram Mandal, Kadapa District. **...Defendants**

NOTICE TO DEFENDANTS

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendants to appear on 04-12-2025 at 10:30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//

B. SYAM SUNDER

Advocate for plaintiff, KADAPA

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు : సిద్ధవటం

O.S.No. 16/2025

శ్రీమతి సయ్యద్ నాసిరా, భర్త సయ్యద్ మస్తాన్ వల్లి, వయస్సు 39 సంIIలు, ముస్లిం కులం, డోర్‌నెం.8/799, వక్కలపేట, కడప సిటీ, ఆధార్ నెం.7086 1282 4319, సెల్: 95426 43103. **...వాది**

Vs

1. పటాన్ నజీర్‌ఖాన్ మరియు ఇతరులు

D8. పటాన్ అన్వర్ ఖాన్, తండ్రి పి. ఇమ్మత్‌ఖాన్, వయస్సు 65 సంIIలు, ముస్లిం కులం, వ్యవసాయం వలన జీవనం, నివాసం: జ్యోతి పంచాయతి, ఖాదర్ బంగ్లా, సిద్ధవటం మండలం, కడప జిల్లా. **...ప్రతివాది నెం.D8**

ప్రతివాది నెం.8కు సమను

పై కనీన వాది పై కనీన ప్రతివాది నెం.8 మరియు ఇతరులపైన పర్మనెంట్ ఇంజక్షన్ కోరుచు సివిల్ వ్యాజ్యం దాఖలు చేసినారు. పై కనీన కేసులో ప్రతివాది నెం.8 హాజరు అగుటకు తేది 05.12.2025న ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, లేదా అడ్వకేట్ ద్వా రా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవల యును. మీరు హాజరు కాని పక్షంలో పరోక్షమున తీర్మాణం చేయుదురని ఇందుమూలకముగా తెలియజేయుచున్నాము.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ

అడ్వకేట్, కడప.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు : సిద్ధవటం

I.A.No. 32/2025

O.S.No. 16/2025

శ్రీమతి సయ్యద్ నాసిరా, భర్త సయ్యద్ మస్తాన్ వల్లి, వయస్సు 39 సంIIలు, ముస్లిం కులం, డోర్‌నెం.8/799, వక్కలపేట, కడప సిటీ, ఆధార్ నెం.7086 1282 4319, సెల్: 95426 43103. **...పిటీషనరు/వాది**

Vs

1. పటాన్ నజీర్‌ఖాన్ మరియు ఇతరులు

R8. పటాన్ అన్వర్ ఖాన్, తండ్రి పి. ఇమ్మత్‌ఖాన్, వయస్సు 65 సంIIలు, ముస్లిం కులం, వ్యవసాయం వలన జీవనం, నివాసం: జ్యోతి పంచాయతి, ఖాదర్ బంగ్లా, సిద్ధవటం మండలం, కడప జిల్లా. **...రెస్పాండెంట్/ప్రతివాది**

రెస్పాండెంట్ నెం.8/ప్రతివాది నెం.8కు నోటీసు

పై కనీన వాది పై కనీన రెస్పాండెంట్ నెం.8/ప్రతివాది నెం.8 మరియు ఇతరులపైన పర్మనెంట్ ఇంజక్షన్ కోరుచు సివిల్ వ్యాజ్యం దాఖలు చేసినారు. పై కనీన కేసులో రెస్పాండెంట్ నెం.8/ ప్రతివాది నెం.8 హాజరు అగుటకు తేది 05.12.2025న ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలయును. మీరు హాజరు కాని పక్షంలో పరోక్షమున తీర్మాణం చేయుదురని ఇందుమూలకముగా తెలియజేయుచున్నాము.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ

అడ్వకేట్, కడప.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 449/2021

గొర్రె@ గురు లక్ష్మీదేవి, W/o లక్ష్మి నారాయణ, హిందూ, 57 సంIIలు, డోర్‌నెం.2/554, బాలాజీనగర్, వైఎమ్ఆర్ కాలనీ, ప్రొద్దుటూరు, కడప జిల్లా. **...పిటిషనరు/వాది**

Vs

2. యర్రగుంట్ల సునంద, W/o లేటు రామసుబ్బారెడ్డి,
3. యర్రగుంట్ల ఓబుల రెడ్డి, S/o లేటు రామసుబ్బారెడ్డి,
4. యర్రగుంట్ల శ్రీకాంత్ రెడ్డి, S/o లేటు రామసుబ్బారెడ్డి,

అందరూ డోర్‌నెం.45/197-11, బాలాజీనగర్, కడప, కడప జిల్లా.

...2,3,4 రెస్పాండెంట్లు/2,3,4 ప్రతివాదులు

నోటీసు

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన వై.రామసుబ్బారెడ్డి గారు గతించినందున అతని తరపున వారసులుగా మిమ్ములను చేర్చ కోరుచూ కలిగిన ఆలస్యంను మన్నించకోరుచు I.A.No.211/2023, I.A.No. 665/2025, I.A.No.666/2025 నెంబరు పిటిషన్‌లను దాఖలు చేసి ఉంటున్నారు. అట్టి పిటిషన్‌లలో 2,3,4వ రెస్పాండెంటు అయిన మీరు పై కోర్టులో హాజరగుటకు గాను 29.12.2025 వ తేదీన వాయిదా ఉంటున్నది. సదరు వాయిదా నాడు పై కోర్టులో ఉదయం 10.30 నిII ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మాణించబడును.

వాయిదా తేది: 29.12.2025

//By Order of the Court//

జి. శ్రీనివాసులు, B.Com., B.L.,

అడ్వోకేటు, ప్రొద్దుటూరు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, KAMALAPURAM

O.S. No. 185/2025

Andhra Pragathi Grameena Bank, Represented by its Branch Manager, Peddacheppali Branch, Peddacheppali, Kadapa District. **...Plaintiff**

Vs

Polathala Ramachandra @ Polathala Ramachandraiah, S/o. P.Chinna Ramaiah, Hindu, aged about 35 years, Agriculture & Business, residing at Apparaopalli Village, Kamalapuram Mandal, Kadapa District, having died his legal representative wife and father i.e. Defendants No. 1 & 2.

1. Polathala Prathibha Kumari, W/o. Late P. Ramachandra @ Ramachandraiah, Hindu, aged about 30 years, Agriculture & Business.
2. Polathala Chinna Ramaiah, S/o. P. Ganganna, Hindu, aged about 55 years, Agriculture & Business.
3. Polathala Venkata Ramana, S/o. P. Manchalaiah, Hindu, aged abut 54 years, Agriculture & Business.

All are residents of Apparaopalli Village, Kamala puram Mandal, Kadapa District.

...Defendants

NOTICE TO DEFENDANT No.1

Please take notice that the Hon'ble Court has ordered for notice to the defendant No.1 to appear on 04-12-2025 at 10:30 A.M. in the above Court, failure to appear by you the matter will be decided exparte.

//By Order of the Hon'ble Court//

B. SYAM SUNDER

Advocate for plaintiff, KADAPA

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సివిల్ జడ్జీ (సీనియర్ డివిజన్) గారి కోర్టులో

I.P.No. 65 / 2025

నారపురెడ్డి ఈశ్వర్ రెడ్డి తండ్రి నాగి రెడ్డి, హిందూ, 56 సంII, R/o డి.నెం. 13/402, వెదుర్ల బజార్, ప్రొద్దుటూరు టౌన్ & మండలం, వైయస్ఆర్ కడప (జిల్లా). **...పిటీషనర్/Debtor**

V/s

1) షైక్ వల్లి బాషా, తండ్రి సత్తార్, 45 సంII, బిజినెస్, డి నెం 17-207, టీచర్స్ కాలనీ, ప్రొద్దుటూరు టౌన్, వై.యస్.ఆర్ కడప జిల్లా.

2) షైక్ సాదిక్, తండ్రి షైక్ ఫక్రుద్దీన్, 43 సంII, బిజినెస్, డి నెం 7/4412, నూరాని మస్జిద్ ఎదురు, శ్రీనివాసనగర్, ప్రొద్దుటూరు టౌన్, వై.యస్.ఆర్ కడప జిల్లా

3) పట్నం ప్రవీణ్ కుమార్, తండ్రి సుబ్బారాయుడు, 45 సంII, బిజినెస్, రూమ్ నెం 12, పృథ్వీ ఆదిత్యారామ్ కాంప్లెక్స్, వివేకానంద క్లాత్ మార్కెట్ పక్కన, కొర్రపాడు రోడ్, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా

4) శ్రీ వేంకటగిరి ట్రేడర్స్ ప్రొప్రయిటర్ C.V. నారాయణ యాదవ్, తండ్రి C. వెంకట సుబ్బయ్య యాదవ్, 52 సంఎఎ, బిజినెస్, రూమ్ నెం 2, పట్టాభిరామ మండి కాంప్లెక్స్, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా.

5) శ్రీ విజయ వినాయక ట్రేడర్స్ ప్రొప్రయిటర్ మోడబోయిన హరి, తండ్రి తిమ్మన్న, 49 సంII, బిజినెస్, రూమ్ నెం 25, పట్టాభిరామ మండి కాంప్లెక్స్, ప్రొద్దుటూరు టౌన్, వై.యస్.ఆర్ కడప జిల్లా.

6) రోషన్ బాబా షాప్ ప్రొప్రయిటర్ ప్రొద్దుటూరు రోషన్ బాబా, తండ్రి రోషన్, 62 సంII, బిజినెస్, రూమ్ నెం 59, పట్టాభిరామ మండి కాంప్లెక్స్, ప్రొద్దుటూరు టౌన్, వై.యస్.ఆర్ కడప జిల్లా.

...రెస్పాండెంట్స్ /Creditors

జనరల్ పబ్లిక్ నోటీసు

పై IPలోని పిటీషనర్/Debtor, పై IPలోని రెస్పాండెంట్స్/Creditors అయిన మీపైన, పై IPలో ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని దాఖలు చేయగా, అందు రెస్పాండెంట్స్ అయిన మీకు మరియు ఇతరులకు ఏమైనా ఆక్షేపణలున్న యెడల పై రాజశ్రీ కోర్టులో వాయిదా 20.01.2026వ తేదీ ఉII గంII 10.30 నిIIలకు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల పై IP పరోక్షమందు తీర్మానించబడునని తెలియచేయడమైనది.

వాయిదా తేది: 20.01.2026

//By Order of the Court//

వి.ఈశ్వర రెడ్డి,

సి. హేమాంబర్

పిటీషనర్ ఫరం అడ్వోకేట్స్, ప్రొద్దుటూరు.